

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

సోమవారం,15 సెప్టెంబర్ 2025
8 పేజీలు




## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో
## రాష్ట్రంలో శరవేగంగా
# పర్యాటకాభివృద్ధి



**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి శరవేగంగా జరుగుతోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం రాజమహేంద్రవరం క్యాంపు కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ 15 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి తీసుకున్న చర్యలు,పనుల పురోగతిని వివరించారు. అదే విధంగా తాజా రాజకీయ పరిణామాలు, వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, మెడికల్ కాలేజీల అంశం,నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధి కోసం చేస్తున్న కృషి, జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణం తదితర అన్ని అంశాలను మీడియా ప్రతినిధులతో మంత్రికందులదుర్గేష్ పంచుకున్నారు. దాదాపు గంట సేపు మీడియా ప్రతినిధులతో మంత్రి దుర్గేష్ సంభాషించారు. మీడియా ప్రతినిధులు అడిగిన అన్నిప్రశ్నలకుస్పష్టంగా సమాధానాలి చ్చారు. కూటమి ప్రభుత్వ 15నెలల కాలంలో రూ.10,644 కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. విశాఖపట్నం, విజయవాడ,తిరుపతిలలో పెట్టుబడిదారుల సదస్సులు ఏర్పాటుచేసి పర్యాటకాభివృద్ధి కి ఉన్న అవకాశాలు వివరించామన్నారు. ఇప్పటికే రూ.698 కోట్లతో 88ప్రాజెక్టులు ప్రారంభించినట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. తద్వారా పర్యాటక, అతిథ్య రంగంలో 3554 మందికి ఉపాధి కలగనుందన్నారు. పర్యాటక రంగం ద్వారా ఆర్థిక పురోభివృద్ధి, ఉపాధి కల్పనకు, సాంస్కృతిక మార్పిడికి బాటలు వేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అదేవిధం గా ఐదేళ్లలో రూ.25,000 కోట్లు పర్యాటక పెట్టుబడులు ఆకర్షించాలని ధ్యేయంగా పెట్టుకున్నామన్నారు. రాష్ట్రంలోని హోటళ్లలో గదుల సంఖ్యను 50వేలకు పెంచేలా నిర్ణయించామన్నారు. ఇప్పటికే ఆ దిశగా అడుగులు పడ్డాయన్నారు. 4.6శాతం ఉన్న జీవీఏను 8శాతానికి పెంచడం, 28 శాతానికి పైబడి జీవీఏను కంట్రిబ్యూట్ చేయడం, పర్యాటక రంగంలో 12శాతం ఉపాధిని 15శాతానికి పెంచాలన్న ధ్యేయంతో పర్యాటకశాఖ పనిచేస్తుందన్నారు. ఈ క్రమంలో టెంపుల్ టూరిజంతో పాటు ఎకో,వెల్‌నెస్,అడ్వెంచర్,క్రూజ్,రివర్,హెరిటేజ్, రిలీజియస్ తదితర టూరిజం ప్రక్రియలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2047 నాటికి ప్రపంచంలో ఏపీని ప్రధానపర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబునాయుడు పర్యాటకరంగానికి పారిశ్రామిక హోదా కల్పించడంతో ఊతం లభించిందని మంత్రి దుర్గేష్అన్నారు. అదేవిధంగా సీఎం చంద్రబాబు నాయుడు చొరవతో నూతన పర్యాటక పాలసీ -2024-29 విడుదల, భూకేటాయింపుల విధానం, ఉపాధి కల్పనపై ప్రోత్సాహకాల విధానం,

- తరువాయి 2లో..

# రక్షణ ఏది?

- చీకటిబడితే మందుబాబులు హల్చల్
- ఎవరిది రక్షణ? పోలీస్‌శాఖ? ఎక్సైజ్ శాఖ?
- ప్రజల్లో తలెత్తుతున్న ప్రశ్నలు





**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** రక్షణ ఏది? అన్నట్లు ఆ కాలనీలో మందు బాబుల్ హల్ చల్,పార్కులో యువత హల్చల్ అధికారులు ఏం చేస్తున్నారు. రక్షణ ఎవరిది? ఎక్సైజ్‌శాఖ, పోలీస్‌శాఖ అన్న ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట పంచాయతీ వాసుదేవా నగర్ వాసుల పరిస్థితి. ఆకాలనీ ఇటు గండేపల్లి మండలం, కొంత జగ్గంపేట మండలం కావడంతో మందుబాబులు, యువత అసాంఘిక కార్యకలాపాలు సైతం ఆకాలనీలో కార్యకలాపాలు పరిపాటిగా మారాయి. ఏఅధికారులు రక్షణ కల్పించాలి అన్న ప్రశ్నలు ఆకాలనీవాసుల్లోతున్నాయి. ముఖ్యంగా ఎక్కువ శాతం గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామపంచాయతీపరిధిలోకి ఆకాలనీఉంది. మరి కొంత భాగం గోకవరం రోడ్డుకి ఆనుకుని, కొంత కాలనీ జగ్గంపేట గ్రామపంచాయతీ పరిధిలోకి ఉంది. ఈ రెండిటి నడుమ ఏ సమస్య వచ్చినాఏ అధికారులు కలవాలి అన్న ప్రశ్నలతో కాలనీవాసులు తల పట్టుకుంటున్నారు. ఈ సమస్యలు ఎలా ఉంటే చీకటి పడితే చాలు మందుబాబులు హల్చల్ జోరుగా సాగుతున్నాయని వాసుదేవా నగర్ కాలనీవాసులు భయాందోళనలు

- తరువాయి 2లో..

## కూటమి ప్రభుత్వం రాక...
# అభివృద్ధికి చేయూత

- రూ.10 లక్షలతో 37వ డివిజన్ 2వ వీధి సిసి రోడ్డు నిర్మాణం పనులకు శ్రీకారం
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంరాకతో అభివృద్ధి పరంగా పరుగులు తీస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డిశ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. ఆదివారం స్థానిక 37వ డివిజన్ 2వ వీధిలో సిసి రోడ్డు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ గత పాలకుల హయాంలో నగరంలో ఎక్కడా కూడా సరైన విధానంలో అభివృద్ధి పనులు జరగలేదన్నారు. చేసినపనులు కూడాఏదో మొక్కుబడి గా ప్రధాన రహదారుల్లో మాత్రమే చేసి డివైడర్లు ఏర్పాటు చేసి రోడ్లను ఇరుకుమయం చేయడం జరిగిందని విమర్శించారు. తాను శాసన సభ్యుడిగా ఎన్నికై కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. రాజమహేంద్రవరం సిటీ పరిధిలోని 42 డివిజన్లలో శిథిలమైన ప్రధాన రహదారులతో పాటు వాటికి ఆనుకుని ఉన్నరోడ్లను సీసీరోడ్లుగా మార్చడం తో పాటు డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేయడం జరుగుతోందన్నారు. ఈవిధంగా నగరంలో రూ.250 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా కొన్నింటికీ ప్రారంభోత్సవాలు చేయగా,మరికొన్ని పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం వర్షాలు ఉన్న నేపథ్యంలో కొన్ని పనులకు అతరాయం జరుగుతున్నా, వర్షాలు పూర్తిగా

- తరువాయి 2లో..

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాష్ట్రంలో శరవేగంగా పర్యాటకాభివృద్ధి

మొదటిపేజి తరువాయి

సాహస పర్యాటక కార్యక్రమాలు వంటి కొత్త పాలసీలు విడుదల చేశామన్నారు. తద్వారా స్థిరమైన, బాధ్యతాయుత, సమగ్ర, పర్యావరణహిత పర్యాటక విధానాలకు శ్రీకారం చుట్టామని, పర్యాటకుల భద్రతకు పెద్దపీట వేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సహజత్వం కోల్పోకుండా పాత కాలం నాటి మండువా లోగిళ్లు,పురాతన కట్టడాల్లో హోమ్ స్టేలు ఏర్పాటు చేసి అత్యాధునిక సౌకర్యాలు కల్పనకు శ్రీకారం చుట్టామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధి కేంద్రం ఇతోధికంగా సాయం అందిస్తోందని మంత్రి దుర్గేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన శాస్కి, స్వదేశీ దర్శన్ 2.0,సీబీడీడీ, ప్రసాద్ స్కీమ్‌ల ద్వారా రాష్ట్రంలో అఖండగోదావరి,గండికోట, సూర్యలంక బీచ్ అభివృద్ధి తదితర పర్యాటక ప్రాజెక్టులతో పాటు అన్నవరం, అహోబిలం, సింహాచలం వంటి దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యాయని,పనులు శరవేగంగా జరుగుతున్నాయ న్నారు. అదే విధంగా బొర్రా గుహలు, లంబసింగికి నిధులు మంజూరు అయ్యాయని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు.ప్రసాద్ స్కీమ్ ద్వారా అన్నవరం,అహోబిలం, సింహాచలం దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. శాస్కి స్కీమ్ ద్వారా అఖండ గోదావరి ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం రూ.94.44 కోట్లు మంజూరు చేసిందని మంత్రి దుర్గేష్ వెల్లడించారు.తద్వారా రాజమహేంద్రవరంలో 127ఏళ్ల చరిత్ర కలిగిన హేవలాక్ వంతెన పునర్నిర్మాణం, పుష్కర ఘాట్ ను అధ్యాత్మిక గమ్యస్థానంగా అభివృద్ధి చేసి డైనమిక్ టూరిస్ట్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దనున్నామన్నారు. బ్రిడ్జిలంకలో వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే శంకుస్థాపన కార్యక్రమం చేశామని, కొన్ని కాంపోనెంట్స్ కి టెండర్లు పూర్తయ్యాయని, మరి కొన్నింటికి తుది దశలో ఉన్నాయన్నారు.ఈ ప్రాజెక్టులో భాగంగా రాజమండ్రితో పాటు కడియం, నిడదవోలును కలుపుతూ సరికొత్త పర్యాటక శోభ తెస్తామన్నారు.15 నెలల కాలంలో నిడదవోలు అభివృద్ధికి దాదాపు రూ.300 కోట్లు వెచ్చించామని మంత్రి దుర్గేష్ వివరించారు. ఏపీలో జిల్లాల పునర్విభజన తర్వాత తూర్పుగోదావరి జిల్లాకు రాజమండ్రి ప్రధాన కేంద్రంగా ఉందని, జిల్లా అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్రలో పరిశ్రమలు వస్తున్నాయన్నారు.ఎర్రమట్టి దిబ్బలు, తిరుమల కొండలకు యునెస్కో జాబితాలో చోటు దక్కించుకోవడం అభినందనీయమన్నారు. దీని వెనుక పర్యాటక శాఖ అధికారుల కృషి ప్రశంసనీయమన్నారు. సహజ వారసత్వ సంపదగా గుర్తించేందుకు మొదటి అడుగు పడిందన్నారు. అహోబిలానికి ఈ గుర్తింపు దక్కేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తూర్పుగోదావరి వ్యవసాయాధారిత, ఆక్వా ఆధారిత జిల్లా కాబట్టి దీన్ని ఆక్వా కల్చర్, అగ్రి కల్చర్ హబ్‌గా చేస్తామని హామీ ఇచ్చారు.ఇప్పటికే సీఎం చంద్రబాబునాయుడు ఆ దిశగా రూపకల్పన చేశారన్నారు. ధాన్యం అధికంగా పండించే ప్రాంతం తూర్పుగోదావరి అని, సివిల్ సప్లై మంత్రి నాదెండ్ల మనోహర్ తో మాట్లాడి ధాన్యసేకరణకు చర్యలు తీసుకున్నామన్నారు. 24 గంటల్లోనే రైతు నుండి సేకరించిన ధాన్యానికి నగదు జమ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రైతు నుండి ధాన్యం సేకరించి రెండు మూడు నెలలైనా నగదు జమ చేసిన దాఖలాలు లేవన్నారు. రైతులకు అందుబాటులో ఉండేలా రైతు సేవా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.తూర్పుగోదావరి జిల్లాలో యూరియా కొరత లేదని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. యూరియా విషయంలో ఎక్కడైనా కొరత ఉందని తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎర్రకాలువ ద్వారా 6500 క్యూసెక్కుల నీరు వచ్చిందని తమకు సమాచారం అందినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. అది 8500 క్యూసెక్కులు దాటితే ప్రమాదం పొంచి ఉంటుదని, ఇప్పటికే తాము కలెక్టరేట్ ఆఫీస్‌లో, ఆర్డీవో కార్యాలయాల్లో, నిడదవోలులో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామని, పంట నష్టం జరగకుండా నియంత్రణ చర్యలు చేపట్టామని రైతులకు భరోసానిచ్చారు. 15,16 తేదీల్లో అమరావతిలో కలెక్టర్ల కాన్ఫరెన్స్ ఉందని మంత్రి దుర్గేష్ అన్నారు. ఇప్పటివరకు జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన పి.ప్రశాంతి పనితీరు అద్భుతమని ప్రశంసించారు. నూతన కలెక్టర్ కీర్తి చేకూరిని స్వాగతిస్తున్నామని, జిల్లా అభివృద్ధికి మంచి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు మంత్రి స్పష్టమైన సమాధానాలు ఇచ్చారు. అభివృద్ధిలో భాగంగా, కార్యనిర్వాహణలో భాగంగా కలెక్టర్లు, ఎస్పీల మార్పులు సహజం అని బదిలీలపై స్పష్టతనిచ్చారు. గోదావరి పుష్కరాలు 2027 లో జరుగనున్నాయని, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పుష్కరాల ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు గుర్తుచేశారు.

ఈ సందర్భంగా ప్రతిపక్షం వైకాపా తీరుపై మంత్రి ఘాటుగా స్పందించారు. పీపీపీ అంటే అర్థం తెలియని ప్రతిపక్షం రాష్ట్రంలో ఉండటం దరిద్రమని మంత్రి దుర్గేష్ విమర్శించారు. పీపీపీ అంటే కేవలం ప్రైవేటీకరణ అని ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారన్నారు. ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్యంతో చేపట్టే ప్రాజెక్టులు పీపీపీ క్రింద వస్తాయని, పీపీపీలో చేపట్టే ప్రాజెక్టులపై అజమాయిషీ, నియంత్రణ ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. నిజంగా గత ప్రభుత్వ హయాంలో మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి అయితే రాజమండ్రి కాలేజీ పరిస్థితి ఏంటో మీడియా ప్రతినిధులే చెప్పాలన్నారు. రాజమండ్రి మెడికల్ కాలేజీ నేటికీ పూర్తికాలేదన్నారు. అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతోందన్నారు. ఐదేళ్లలో దశల వారీగా ఎన్ని మెడికల్ కాలేజీలు కట్టారో లెక్క చెప్పాలన్నారు. పర్యాటక రంగానికి ఏటా రూ.7 కోట్ల అత్యధిక ఆదాయాన్నిచ్చే హరిత రిసార్ట్స్ స్థానంలో రుషికొండ ప్యాలెస్ లాంటి రాజప్రాసాదం నిర్మాణం చేపట్టి పర్యాటక ఆదాయానికి గత ప్రభుత్వం గండి కొట్టిందని మంత్రి దుర్గేష్ అన్నారు. ఆదాయాన్ని కోల్పోయిన పర్యాటక శాఖ ఏటా కోటి రూపాయలు కరెంట్ బిల్లులు కట్టే పరిస్థితి వచ్చిందన్నారు. 90శాతం ప్రజా సమస్యలు, 10 శాతం సినిమా కోసం సమయం వెచ్చిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై రోజాకు మాట్లాడే అర్హత ఉందా? అని మంత్రి కందుల దుర్గేష్ నిలదీశారు. పర్యాటక మంత్రిగా రోజా రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాజెక్టు అయినా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. పంచాయతీలకు ఆదాయాన్ని పెంపొందించే కార్యక్రమాలు చేపడుతున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. ఏనాడు కూడా ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో అలసత్వం వహించలేదని, ఖాళీ సమయాన్ని మాత్రమే సినిమాల కోసం వెచ్చిస్తున్నారన్నారు. ఆయనకు సినిమా, రాజకీయం తప్ప మరో వ్యాపకం లేదన్నారు. కానీ రోజాకు వ్యాపారాలున్నాయి..దొంగ వ్యాపారాలున్నాయి. కబ్జాలు చేస్తున్నారని మండిపడ్డారు.

73,74 రాజ్యాంగ సవరణల ద్వారా సంక్రమించిన 11వ షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు నిర్వహిస్తామని మంత్రి దుర్గేష్ అన్నారు. గత ఐదేళ్లలో గ్రామసభలను పట్టించుకోని గత ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించలేదని మీడియా ప్రతినిధులను ప్రశ్నించారు. గత ప్రభుత్వం గ్రామసభలను నిర్వహించకుండా పక్కనబెడితే వాటిని ప్రారంభించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. రాష్ట్రంలో తాము ఏ కొత్త ప్రాజెక్టు, ఏ కొత్త కార్యక్రమం చేపట్టినా తాము ప్రజాభిప్రాయం మేరకే ముందుకు వెళుతున్నామన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ గ్రామాలను పట్టించుకోలేదన్నారు. డిప్యూటీ సీఎం, జనసేనాని పవన్ కళ్యాణ్ నేతృత్వంలో అక్టోబర్ నుండి జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం చర్యలు చేపడతామన్నారు.

జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో మంత్రిగా అవకాశం లభించిందని, పరిపాలన దక్షుడైన విజనరీ లీడర్ సీఎం చంద్రబాబునాయుడు మార్గదర్శకత్వంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో అన్నారు.

## విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్‌గా నియమితులు కర్రి అప్పలస్వామి

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్‌గా నియమితులు అయినా సందర్భంగా కర్రి అప్పలస్వామికి చిరుసన్మానం చేసిన భవానిపురం విశ్వబ్రాహ్మణ సోదరులు..

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కోటిని వెంకట రమణ ,కాగితపు మురళి కృష్ణ,కొమ్మోజు సత్యనారాయణ, తుంపల చిన్నమయి చారి,వీసాకోటి దుర్గ రావు ,పొన్నాడ గణేష్ , రామోజు శివ ,మహేశ్వరపు అన్నజి,తడలవెంకటేష్,పెదగడ నాని, పెదగడ వాసు, దార్ల కామేష్, కోటని నారి,ఎత్తుల కుమార్,వెల్దుర్తి అనిల్ అందరూ సత్కరించి విశ్వబ్రాహ్మణ అభివృద్ధి కోసం ఏళ్ల వేళల కృషి చేసి,మరింత అభివృద్ధి పథంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్‌కి మంచి పేరు తేవాలని కోరుకున్నారు.

## వట్లూరులో కిరాణా షాపు యజమానిపై కత్తితో దాడి : బంగారం అపహరణ



**ఏలూరు, మేజర్ న్యూస్ :** గుర్తు తెలియని అగంతకుడు వృద్ధురాలిపై కత్తితో దాడి చేసి ఆమె వద్ద ఉన్న బంగారు నగలను అపహరించుకు పోయాడు. ఈఘటన ఏలూరు త్రీ టౌన్ పరిధిలోని వట్లూరులో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. బాధితురాలు సింగం శెట్టి నాగేశ్వరమ్మ స్థానికంగా కిరాణా దుకాణం నిర్వహిస్తూ ఉంటుంది. కూల్ డ్రింక్ కావాలని వచ్చిన అగంతకుడు ఆమెపై విచక్షణ రహితంగా కత్తితో దాడి చేసి అనంతరం బంగారాన్ని అపహరించకు పోయాడు. ఆమె ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# రక్షణ ఏది?

మొదటిపేజి తరువాయి

చెందుతున్నారు.మరోపక్క యువత కాలనీలోఉన్నపార్కును సైతంవదలకుండా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత స్థానిక అధికారులు వివిధ అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్నామని చెప్తున్నారు తప్ప వాసుదేవ నగర్‌లోని సమస్యలు పట్టవా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మందుబాబులు కాలనీ రోడ్లు పైనే హల్చల్ చేస్తూ మందు సేవిస్తూ మమ్మల్ని ఎవడు అడుగుతాడులే అన్నట్లు వ్యవహరిస్తూ ఉన్నారని వాపోతున్నారు. అంతేకాకుండా మద్యం బాటులను రోడ్డుపైనే బద్దలు కొట్టడంతో గాజు పెంకులు రోడ్లపైనే దర్శనం ఇస్తున్నాయని, రోడ్లమీద ఆచి తూచి నడవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాసుదేవా నగర్‌కి దగ్గర్లో మద్యం షాపు ఉండడం వలన మరి మద్యం ప్రియులు ఆగడాలకు అంతు లేకుండా పోతుందని పలువురు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వాసుదేవానగర్ సమస్యలను పరిష్కరిస్తారని కోరుతున్నారు.

# కూటమి ప్రభుత్వం రాక... అభివృద్ధికి చేయూత

మొదటిపేజి తరువాయి

తగ్గిన తరువాత నగరంలోని ప్రతి రహదారిలో ఉన్న ప్రతి చిన్న గుంతను పూడ్చి గుంతలు లేని నగరంగా తీర్చిదిద్దుతా మన్నారు. ఈ మేరకు ఇటీవల నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంతో సమీక్ష సమావేశం నిర్వహించగా ఆ మేరకు ఇంజనీరింగ్ విభాగం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. త్వరలోనే గుంతలు లేని నగరాన్ని మనమంతా చూస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డిశ్రీనివాస్ అన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు,స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## "స్వస్థ నారి - సశక్త్ పరివార్ అభియాన్" సెప్టెంబర్ 17న జిల్లా వ్యాప్తంగా ప్రారంభం

**– మహిళలు, పిల్లలు,యౌవనదశ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి**

**– కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** మహిళల ఆరోగ్యం – బలమైన కుటుంబానికి పునాది అనే లక్ష్యంతో "స్వస్థ నారి–సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2, 2025 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. "స్వస్థ నారి– సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం మహిళలు, పిల్లలు,యౌవన దశలో ఉన్నవారి ప్రత్యేక ఆరోగ్య అవసరాలను గుర్తించి తగిన వైద్యసదుపాయాలు కల్పించడం అన్నారు.అందులో భాగంగా ఎన్‌సీడి స్క్రీనింగ్, టిబి గుర్తింపు, రక్తహీనత (అనీమియా), సికిల్‌సెల్ స్క్రీనింగ్, గర్భిణీ – ప్రసవానంతర ఆరోగ్య పరీక్షలు, రోగనిరోధక టీకాలు, రుతుక్రమ ఆరోగ్య అవగాహన, పోషణ ప్రోత్సాహం, రక్తదానం శిబిరాలు, పీఎంజేఏవై ఆయుష్మాన్ కార్డుల పంపిణీ వంటి ప్రత్యేక కార్యక్రమాలుచేపట్టబడనున్నట్లూ తెలిపారు.

జాతీయ స్థాయి ప్రారంభోత్సవం సెప్టెంబర్ 17న ఇండోర్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ,రాష్ట్రస్థాయిలో విశాఖపట్నంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకార్యక్రమంలో పాల్గొననున్నారు.జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి మహిళా శిశు సంక్షేమ, విద్య,ఆయుష్ శాఖలతో పాటు ఆరోగ్య శాఖ బృందాలు సమన్వయంతో పని చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా స్థాయి కార్యక్రమం సెప్టెంబర్ 17న ఉదయం 11 గంటలకు ధవలేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి దగ్గుబాటి పురందరేశ్వరి, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించ నున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. కే. వెంకటేశ్వర రావు తెలిపారు. మొత్తం జిల్లాలో 421 ఆరోగ్య శిబిరాలు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, పీహెచ్సీలు, సీహెచ్సీలు, జిల్లా ఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు.మండల స్థాయిలో స్థానిక ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ప్రారంభోత్సవాలు జరగనున్నట్లు తెలిపారు.

# పలు గ్రామాల్లో కార్డన్ అండ్ సెర్చ్





కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు, ఆదివారం తెల్లవారుజామున కాకినాడ మరియు పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ సూచనలతో, పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్, సర్కిల్ ఎస్ఐలు, స్థానిక పోలీస్ స్టేషన్ల సిబ్బంది, కాకినాడ రూరల్ సిఐ, సర్కిల్ ఎస్సైలు మరియు సిబ్బంది, సర్పవరం సిఐ మరియు కాకినాడ క్రైమ్ సిఐ, ఎస్ఐలు మరియు సిబ్బంది, సామర్లకోట ఇన్స్పెక్టర్, ఎస్ఐలు, స్థానిక పోలీస్ స్టేషన్ల సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది మరియు డ్రోన్ కెమెరా సహాయంతో పలు గ్రామాల్లో విశేషమైన కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడింది:

గొల్లప్రోలు మండలం చందుర్తి గ్రామం; సర్పవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని దుమ్ములపేట; ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని కొవ్వూరు గ్రామం; సామర్లకోట పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప అపార్ట్మెంట్స్, టిడికో బిల్డింగ్స్‌లలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో అనుమానాస్పద వ్యక్తులను అడిగి విచారించడం, వారి వివరాలను నమోదు చేయడం జరిగింది. గ్రామంలో కొత్తగా నివాసం ఉంటున్న వ్యక్తుల సమాచారం తీసుకోవడం జరిగింది. అనుమానిత ద్విచక్రవాహనాలు, కార్లు మరియు ఆటోలపై తనిఖీలు నిర్వహించడం జరిగింది. వాహనాల డాక్యుమెంట్లు లేకుండా ఉన్న వాహనాలు కార్లు: 2, ఆటోలు: 1, బైకులు: 111 స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ ఆపరేషన్‌లో పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్, సర్కిల్ ఎస్ఐలు, స్థానిక పోలీస్ స్టేషన్ల సిబ్బంది, కాకినాడ రూరల్ సిఐ గారు, సర్కిల్ ఎస్సైలు మరియు సిబ్బంది, సర్పవరం సిఐ మరియు కాకినాడ క్రైమ్ సిఐ, ఎస్ఐలు, మరియు సిబ్బంది, సామర్లకోట ఇన్స్పెక్టర్, ఎస్ఐలు, స్థానిక పోలీస్ స్టేషన్ల సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంలో పోలీసులు మాట్లాడుతూ గ్రామాల్లో కొత్త వ్యక్తులు కనిపించినప్పుడు లేదా అనుమానాస్పదంగా వ్యవహరిస్తే, వెంటనే మీకు సమీపంలోని పోలీస్ స్టేషన్‌ను సమాచారం ఇవ్వాలని, వాహనాలను చట్టబద్ధమైన డాక్యుమెంట్లతో ఉపయోగించాలని, డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ మరియు పల్యూషన్ సర్టిఫికేట్ తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలన్నారు. పోలీస్ శాఖ చేస్తున్న తనిఖీలు సమాజ భద్రత, అపరాధ నివారణ, మరియు శాంతి భద్రతల కోసం మాత్రమేనని ప్రజలు గ్రహించాలన్నారు. పోలీస్ శాఖ మీ రక్షణ కోసం పనిచేస్తోంది. మీ సహకారం ఎంతో అవసరం అన్నారు.

# విశాఖలో 28న రోటరీ మెగా బ్యాట్మెంటన్ టోర్నీ



**కాకినాడ, మేజర్ న్యూస్** : రోటరీ గ్రేటర్ విశాఖ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 28న రోటరీ మెగా బ్యాట్మెంటన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు గ్రేటర్ విశాఖ రోటరీ క్లబ్ అధ్యక్షులు నేతాజీ తెలిపారని రోటరీ గోల్డెన్ జూబ్లీ కాకినాడ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ తెలిపారు. ఈ టోర్నమెంట్లో కృష్ణాజిల్లా నుండి జిల్లా నుండి శ్రీకాకుళం జిల్లా వరకు ఉన్న రోటరీ క్లబ్బులకు చెందిన సభ్యులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటారని వివరించారు.

పాల్గొనే క్రీడాకారులు మరియు టీంలో ఈనెల 22వ తారీకు లోగా 800 చెల్లించి వారి పేరు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారని క్రీడల సందర్భంగా అందించే టీ షర్టు మరియు లంచ్ రిఫ్రెష్మెంట్ ఏర్పాటు చేస్తున్నారని డాక్టర్ గోపి వివరించారు. మెన్ అండ్ ఉమెన్ డబుల్స్‌లో కూడా టోర్నమెంట్ జరుగుతోందని అన్ని క్లబ్‌లో ఉన్న బ్యాట్మెంట్ ప్లేయర్ పంపడం ద్వారా ఈ క్రీడా సంబరాలు మరింత వైభవంగా నిర్వహించబడతాయని డాక్టర్ గోపి అభిప్రాయం వ్యక్తం చేశారు. విశాఖపట్నం రైల్వే న్యూ కాలనీలో ఉన్న బ్యాట్మెంటన్ ఇండోర్ స్టేడియంలో ఈ టోర్నర్నమెంట్ ఆ రోజు ఉదయం 8-30 నుండి సాయంత్రం 6-30 గంటల వరకు జరుగుతోందని ఇతర వివరాలకు భాస్కర్ 9052170666, స్పోర్ట్స్ కన్వీనర్ సునీల్ కుమార్ 6281251231, కళ్యాణ్ చక్రవర్తి 94409 90288లో సంప్రదిం చవచ్చని డాక్టర్ గోపీనాథ్ తెలిపారు.

# కిడ్నీలను పదిలంగా కాపాడుకోవాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** శరీర జీవక్రియలు అన్నిటికీ అతి ముఖ్యమైన అవయవం కిడ్నీలని, వీటి పనితీరు మందగించినా, పూర్తిగా నిలిచిపోయినా రకరకాల ఆరోగ్య సమస్యలు వేధించే అవకాశం ఉన్నందున వాటిని పదిలంగా కాపాడుకోవాలని ప్రముఖ కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్ సానా ప్రవీణ్ పేర్కొన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. మధుమేహం ఉన్న ప్రతి పదిమందిలో ఒకరు కిడ్నీ వ్యాధులకు గురవుతున్నారని అన్నారు. శరీరంలో ఎల్లప్పుడూ యూరియా క్రియాటిక్ వంటి చాలా రకాల వ్యర్థాలు, విష పదార్థాలు ఉత్పత్తి అవుతుంటాయని వాటిని శరీరం నుంచి మలమూత్ర విసర్జనలో బయటికి పంపించి మనిషిని ఆరోగ్యంగా ఉంచడంలో కిడ్నీలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. స్థూలకాయం, మద్యపానం, అధిక రక్త పోటు, ధూమపానం, తగినంత నీరు తీసుకోకపోవడం, వంశపారంపర్యం, మూత్రాన్ని తరచుగా గంటల తరబడి ఆపుకోవడం వంటి కారణాలతో కిడ్నీలో రాళ్లు, కిడ్నీలో ఇన్ఫెక్షన్లు తదితర వ్యాధులు వస్తాయని అన్నారు. వాటి పనితీరు మందగిస్తే దానిని పూర్తిస్థాయిలో ఆరోగ్యకరంగా చేయడం కష్టం కాబట్టి తొలి దశలోనే గుర్తిస్తే మేలన్నారు. మధుమేహం ఉన్నవారు ప్రతి ఏటా ఒకసారి కిడ్నీలో పనితీరును పరీక్ష చేయించుకోవాలని డాక్టర్ ప్రవీణ్ తెలిపారు. సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, న్యాయవాది యనమల రామం, బుద్ధరాజు సత్యనారాయణరాజు, చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్ నాయుడు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



కాకినాడ,మేజర్‌న్యూస్: రమణయ్యపేట అడబాల ట్రస్ట్ కార్యాలయంలో ఆర్ అండ్ బి విశ్రాంత సూపరింటిండింగ్ ఇంజనీర్ పెనుమత్స సీతారామరాజు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని వృద్ధులకు దుప్పట్లు, భోజన ప్యాకెట్ల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సీనియర్ సిటిజన్స్ సంఘ అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు మాట్లాడుతూ దివంగతులైన మామగారిని స్మరించుకుంటూ వారి అల్లుడు ఎస్వి గోపాల నరసరాజు వృద్ధులకు దుప్పట్లు, భోజన ప్యాకెట్లు సమకూర్చడం అభినందనీయమని అన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జీ. కృష్ణమోహన్ మాట్లాడుతూ మన ముందు తరాల్లో జీవించిన వ్యక్తుల జీవితాలు, వారు నిర్వర్తించిన కార్యాలు తరం తరం మనకు సంక్రమిస్తాయన్నారు. మహాలయపక్ష రోజులలో మన కుటుంబ పూర్వీకులను తలుచుకుని వృద్ధులకు దుప్పట్లు, భోజన ప్యాకెట్లు సమకూర్చడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపతి రాజు సత్య మాధవి, మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్, ప్రసాద్ నాయుడు, ఎస్.శ్రీనగేష్, చింతపల్లి సుబ్బారావు, పి.ధర్మచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# హిందీ భాషను నేర్చుకోవడం తప్పనిసరి



కాకినాడ, మేజర్ న్యూస్ : నేటి ఆధునిక కాలంలో పలు కారణాల రీత్యా హిందీ నేర్చుకోవడం చాలా అవసరమని ఆర్మీ విశ్రాంత ఉద్యోగి ఎస్.శ్రీనగేష్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ హిందీ భాషా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1949 సెప్టెంబర్ 14న రాజ్యాంగ సభ హిందీని జాతీయ భాషగా గుర్తిస్తూ తీర్మానించడంతో ఈ దివస్ దేశవ్యాప్తంగా హిందీ దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. హిందీ మన జాతీయ భాషేగాక ప్రపంచ దేశాల్లో ఉన్న భాష అన్నారు. రైల్వే, టెలికం, పోస్ట్ ఆఫీస్ తదితర కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో హిందీ అధికార భాషగా ఉందన్నారు. ఉద్యోగాలు, వ్యాపార అభివృద్ధికి గాను హిందీ అవసరమైనందున దాని ప్రాముఖ్యతను గుర్తించి అందరూ హిందీని అభ్యసించాలి అని అయితే మాతృభాషను నిర్లక్ష్యం చేయరాదన్నారు. మొదటి ప్రాధాన్యత మాతృభాషకు ఇవ్వాలని తదనంతరం హిందీ, ఇంగ్లీషు నేర్చుకోవాలని శ్రీనగేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ప్రసాద్ నాయుడు, పి.ధర్మచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## జన సైనికుడు కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్ అందించిన మంత్రి దుర్గేష్



**పెరవలి, మేజర్ న్యూస్ :** మల్లేశ్వరం గ్రామంలో ఇటీవల మరణించిన జనసేన పార్టీ కార్యదర్శి గుత్తుల నాగార్జునకి క్రియశిలక సభ్యత్వం ఇన్సూరెన్స్ 5 లక్షల చెక్కును సెప్టెంబర్ 14వ తేదీ ఆదివారం నిడదవోలు శాసనసభ్యులు, రాష్ట్ర పర్యాటక, సంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ చేతులమీద నాగార్జున కుటుంబ సభ్యులకి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లేశ్వరం ఎంపీటీసీ కోటిపల్లి దేవిక రాణి, పెరవలి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పిప్పర రవికుమార్, ఎక్స్ ఎంపీపీ కోటిపల్లి మురళీకృష్ణ, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు మేడిచర్ల భాస్కర శివ, పాములపర్తి కృష్ణమూర్తి, బొలిశెట్టి శివాజీ, పోతుల మారుతి తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా నిర్వహించిన ఉచిత డీఎస్సీ కోచింగ్‌లో టీచర్ ఉద్యోగాలు సాధించిన 23 మందికి అభినందన సత్కార కార్యక్రమం




**- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,**
**జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్,**
**జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి**

**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** స్థానిక రావులమ్మ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా నిర్వహించిన ఉచిత టెట్ డీఎస్సీ కోచింగ్‌లో 23 మంది ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించడంతో వారికి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభినందన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి ముఖ్య అతిథులుగాహాజరయ్యారు. అనంతరం ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన 23 మంది మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కువమంది ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించాలని ఉద్దేశంతో జ్యోతులనెహ్రూ ఫౌండేషన్ ద్వారా సకల వసతులు కల్పించి బెస్ట్ పేకాలిటితో బెస్ట్ మెటీరియల్ తో చక్కని వసతి, భోజన వసతితో పాటు మా స్వస్థలాలకు వెళ్లేందుకు బస్సులుఏర్పాటు చేసి మమ్మల్ని ఈరోజుటీచర్లుగా ఉద్యోగాలు సాధించడానికి అన్ని రకాలుగా సహాయసహకారాలు అందించిన జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతులమణి,జ్యోతులనవీన్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు జీవిత కాలం రుణపడి ఉంటామని మా కన్న తల్లిదండ్రులు జన్మనిస్తే మీరు మాకు పునర్జన్మని ఇచ్చి ఈరోజు టీచర్లుగా భావితరాలకు విద్యను అందించే అవకాశాన్ని కల్పించడం మాఅదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఫౌండేషన్ డిఎస్సీకమిటీ సభ్యులు మాట్లాడుతూ తొలి ప్రయత్నంలోనే కార్పొరేట్ కోచింగ్ సెంటర్లకు దీటుగా మంచి రిజల్ట్స్ సాధించామని దీనికి ముఖ్య కారణం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ డెడికేషనని జ్యోతుల నవీన్ అంకిత భావం, జ్యోతుల మణి అన్నపూర్ణల ఆదరించి అన్నం పెట్టడం వలనే సాధించామని అన్నారు. జ్యోతుల మణి, నవీన్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జ్యోతులనెహ్రూ ఫౌండేషన్ ద్వారా మీఅందరికీ ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంతో ఏర్పాటైన ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్‌కు 400మంది పైబడి కోచింగ్ తీసుకుంటే ఈరోజు 23మంది ఉపాధ్యాయులుగా ఉద్యోగం సాధించడం చాలా ఆనందంగా ఉందని చాలామంది అర మార్కు, ఒక మార్కు తేడాతో క్వాలిఫై అవ్వకపోవడం చాలా దురదృష్టకరమని అయినా వారికి కూడా మీలాగే ఒక మీటింగ్ ఏర్పాటు చేసి ప్రైవేట్ విద్యా సంస్థల్లోనూ, ప్రైవేటు సంస్థల్లోనూ ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ విద్యార్థులకు విద్యావ్యవస్థ ద్వారా అన్ని మౌలిక వసతులు కల్పించాలని లక్ష్యంతో ఏర్పడిందని అందులో భాగంగా స్కూల్స్‌కి బెంచీలు కుర్చీలు, ఫ్యాన్స్ ఏర్పాటు చేయడమే కాకుండా వృద్ధాశ్రమం కూడా ఏర్పాటు చేయాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఆడబిడ్డకు పెళ్ళికానుక, ఆటో కార్మికులకు ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమం ఇలా అనేక కార్యక్రమాలు చేస్తూనే గత నాలుగు సంవత్సరాలుగా ఉచిత అన్నా క్యాంటీన్ జగ్గంపేటలో ఏర్పాటు చేసి కార్యకర్తల సహకారంతో నడిపిస్తున్నామని దీనికి అన్ని విధాల సహకరిస్తున్న నాగేంద్రచౌదరిని కూడాఈసందర్భంగా అభినందిస్తున్నా మని అన్నారు. డీఎస్సీ కోచింగ్ కష్టపడి పని చేసిన జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ డీఎస్సీ కోచింగ్ కమిటీ13మంది సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు,అడప భరత్, కొత్తకొండ బాబు, పోతుల మోహన్ రావు, వీరం రెడ్డి కాశి బాబు, పిల్లా చంటిబాబు,బస్వా వీరబాబు, తోట రవి, కోర్పు సాయి తేజ, గాంధీ, అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, పాలచర్ల నాగేంద్ర చౌదరి, పాఠం శెట్టి రవి, సొసైటీ ప్రెసిడెంట్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కమిటీ సభ్యులు నీలంచక్రధర్,తోలేటి సూర్య నారాయణ, ముమ్మిడివరపు సురేష్, కంటే ఉదయభాస్కర్, గద్దే మారుతి, పడాల బాలాజీ, పుర్వేశ్వరన్న, రఘురామరాజు, అడపా తాతాజీ, సిహెచ్ జోసఫ్, బుద్ధా జి, తదితరులు పాల్గొన్నారు.

# కాలువలో పడి వృద్ధురాలు మృతి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని లొల్ల పాత వంతెన వద్ద ఆత్రేయపురం గ్రామానికి చెందిన ఆవిడి సత్యవతి (60) నీటిపై కొట్టుకు వచ్చింది. దీంతో గ్రామస్తులు ఎస్సై ఎస్.రాముకు తెలిపారు. స్పందించిన ఆయన కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. వివరాల ప్రకారం సత్యవతి శనివారం పనిమీద బయటికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. ఆచూకీ కోసం అన్ని వెతికిన ఆచూకీ దొరకలేదు. తమ్ముడు సూర్యారావు అక్క అని గుర్తుపట్టాడు. అతను ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించిన విద్యార్థులు




కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నేషనల్ వైడ్ క్లీన్లినెస్ డ్రైవ్ –2025లో భాగంగా పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో స్వచ్ఛత పక్వాడ– 2025 లో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రతి ఆదివారం నిర్వహించే సేవా కార్యక్రమాలలో భాగంగా 50 మంది వాలంటీర్లు బృందాలుగా విడిపోయి కళాశాల పరిసర ప్రాంతాలను, సమీపంలో గల పబ్లిక్ పార్క్ ను శుభ్రపరిచారు. ఇదివరకు నాటిన మొక్కల చుట్టూ నీటి పుంతలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, ప్రతి ఆదివారం సేవకు కొంత సమయాన్ని కేటాయించడం అభినందించే విషయమని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నాటిన మొక్కలను సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ విషయమై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంత తగ్గించే ప్రయత్నం చేయాలని అన్నారు . స్వచ్ఛభారత నిర్మాణం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి డి అశ్విని, సూపర్వైజర్ గణేష్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అన్నదానం

**- పాల్గొన్న భక్తులు**

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని, అన్నప్రసాదం స్వీకరించారు. వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు

**- ఆదివాసీ గిరిజనసంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు**




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** కార్మిక సమస్యలనుకూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం రాజవొమ్మంగిలో సిఐటియు మండల సమీక్ష సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు పి రామరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని హాజరైన లోతా రామారావు మాట్లాడుతూ ఐక్య పోరాటాల ద్వారానే కార్మిక సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు..స్కీం వర్కర్ లు అయిన అంగన్వాడి,ఆశ,మిడ్ డే మీల్స్ వర్కర్ల కనీస వేతనం అమలు చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,భవన నిర్మాణం,కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్,రవాణా రంగ కార్మికులు,ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇతర రంగాల కార్మికుల అనేక సమస్యలతో సతమతమవుతున్న కూటమి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల పక్షాన నిలబడాల్సిన కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి బడా కార్పొరేటర్ల కు దాసోహం అయ్యిందని విమర్శించారు. కార్మికుల డిమాండ్ల పరిష్కారం కోసం భవిష్యత్తులో జరిగే ఐక్య ఉద్యమాలకు కార్మికులు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ,ఆశ, మిడ్డే మీల్స్,ప్రజాసంఘాల నాయకులు కె వెంకటలక్ష్మి, టి శ్రీను, సత్యవతి,వరలక్ష్మి,రత్న కుమారి,తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలను ప్రారంభించిన భాజపా నాయకుడు ఉమ్మడి



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతా లలో నిర్వహించే ఉత్సవాల ద్వారా భక్తి పరవశంతో పాటు సంబంధ బాంధవ్యాలు మెరుగుపడతాయని భారతీయ జనతా పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ ఉమ్మడి వెంకటరావు అన్నారు. ఆదివారం ఏలేశ్వరం బస్టాండ్ ప్రాంగణంలో గల దుర్గాదేవి ఆల యంలో దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భ ంగా రాట వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ తొమ్మిది రోజులపాటు నిర్వహించే దసరా ఉత్సవాలలో భక్తి తో పాటు మనుషుల మధ్య సంబంధం బాంధవ్యాలు మెరుగుపడతాయి అన్నారు. కులాలకు అతీతంగా నిర్వహించే ఈ దసరా ఉత్సవాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని దుర్గాదేవి ఆశీస్సులు పొందాలనిఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పొన్నూరు వెంకటరమణ, అలమండ దుర్గాప్రసాద్, ప్రగలపాటి కామేష్ బత్తుల దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# స్వామిత్వ సర్వేలో సొంత పెత్తనాలు.. ప్రభుత్వానికి చెడ్డపేరు ఖాయమేనా?



- ఆస్తుల, ఇల్లుల దస్తావేజుల ఫోటోస్టాట్ కాపీలు ఆధార్ వివరాలు ఇవ్వాలని డిమాండ్
- గతంలో ఇచ్చిన వివరాలు ఏమయ్యాయి అని ప్రశ్నిస్తున్న ప్రజలు
- రోవర్లు సాంకేతిక సిబ్బంది లేకుండానే స్వామిత్వ సర్వే
- భూమి కొలతలు తీసుకోవడానికి వస్తున్న బృందంలో గ్రామ సర్వేయర్ విఆర్ఓలు లేకుండా కొలతలు ఎలా తీసుకుంటారు చాలా చోట్ల గ్రామస్తుల ప్రశ్న

**పెరవలి, మేజర్ న్యూస్ :** స్వామిత్వ హడావిడి చూస్తుంటే గత ప్రభుత్వం నిర్వహించిన ఓటిఎస్ (వన్ టైం సెటిల్మెంట్) కార్యక్రమాన్ని గుర్తుకు తెస్తుంది అని పెరవలి మండలం వ్యాప్తంగా అనేకమంది ప్రజలు వాపోతున్నారు. గత ప్రభుత్వం రూ. 10,000/- చెల్లిస్తే ఇంటికి దస్తావేజు ఇప్పిస్తామని, అది క్రయవిక్రయాలకి బ్యాంకులో తాకట్టు పెట్టుకోవడానికి ఉపయోగపడుతుంది అని ఊదరగొట్టింది. తీరా అది పొందిన వాళ్లు బ్యాంకుకు వెళితే ఆ కాగితం ఎందుకు ఉపయోగపడదు అన్న సమాధానం వచ్చింది. దానికి కారణం, భూమి రికార్డులకు సంబంధించిన డాక్యుమెంట్లు ఇచ్చే అధికారం రెవెన్యూ శాఖది. కానీ ఓటిఎస్ డాక్యుమెంట్లు పంచాయతీరాజ్ వారు ఇవ్వటం జరిగింది.అదే పొరపాటునీ ఇప్పుడు అధికార యంత్రాంగం మళ్లీ పునరావృతం చేస్తుంది. సర్వే మరియు భూమి రికార్డుల విభాగానికి అనుసంధానంగా పనిచేస్తున్న గ్రామ సర్వేయర్లతో క్షేత్రస్థాయిలో ఖచ్చితత్వంతో అమలు చేస్తే స్వామిత్వ ప్రాజెక్టు ద్వారా ఇచ్చే ప్రాపర్టీ కార్డులు చెల్లుబాటు అవుతాయి అలానే చట్టబద్ధత కూడా ఉంటుంది. కానీ సర్వేకు ఇంటింటికి వచ్చే అధికారులు ఇళ్లకు, ఖాళీ స్థలాలకు సంబంధించిన దస్తావేజుల ఫోటోస్టాట్ కాపీలు, ఆధార్ వివరాలు, ఫోటోలు ఇవ్వాలని అధికారులు ఇస్తున్న ఆదేశాలను చూస్తుంటే స్వామిత్వ ప్రాజెక్టుకి ఉన్న ముఖ్య ఉద్దేశం అమలకు నోచుకునే లాగా లేదు. మరియు ఇలా దస్తావేజులు ఫోటో స్టాట్లు, ఆధార్ వివరాలు ఇవ్వడం వల్ల కొన్నిచోట్ల దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని ఇల్లు ఖాళీ స్థలాల యజమానులు వాపోతున్నారు. దీనిపై నోడల్ ఆఫీసర్ అయిన పెరవలి ఈవోఆర్డి సిహెచ్ వెంకటరమణ ను వివరణ అడగగా దస్తావేజులు ఇవ్వకపోతే ఎలా ఇవ్వకపోతే మీకు ఆ ఇంటిపై హక్కు లేదనుకోవాల్సి వస్తుంది, దస్తావేజులు లేవు అనుకోవాల్సి వస్తుంది, ఆ ఇల్లు మీది కాదనుకోవాల్సి వస్తుంది అంటున్నారని వారు వాపోతున్నారు. దీనివల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా ఉంది. కొన్ని గ్రామాల్లో సచివాలయ సిబ్బందికి అదనంగా బయట వాళ్లని కలిపి, బృందాలు కింద విడిపోయి కొలతలు సేకరించడం జరుగుతుంది. గ్రామ సర్వేయర్లు వ్యవసాయ భూముల రీ సర్వే పనులలో తలమునకలై ఉన్నారని, కనుక వారు లేకుండానే భూమి కొలతలు మిగిలిన సచివాలయ ఉద్యోగులు పూర్తి చేయాలని అధికారులు ఆదేశాలు ఇస్తున్నారు. నిజానికి భూమి కొలతలు, విస్తీర్ణం నిర్ణయించవలసిన అధికారం 1923 సర్వే మరియు భూమి సరిహద్దుల చట్టం ప్రకారం, సర్వే మరియు భూమి రికార్డుల శాఖకు మాత్రమే ఉంది. గ్రామ సచివాలయ వ్యవస్థలో ఆ శాఖకు అనుసంధానంగా పనిచేసే వ్యక్తి గ్రామ సర్వేయర్ మాత్రమే. రాష్ట్రంలో ఉన్న 679 మండలాల్లో సుమారుగా 9000 మంది గ్రామ సర్వేయర్లు పనిచేస్తున్నారు. కానీ భూమి కొలతలు తీసుకోవడానికి రాష్ట్రం మొత్తం మీద ఒక్క గ్రామ సర్వేయర్ కూడా క్షేత్రస్థాయిలో కనపడుటలేదు. కానీ అధికారం యంత్రాంగం మాత్రం జరగవలసిన పనిలో నైపుణ్యం ఉన్న వారందరినీ పక్కనపెట్టి ఎటువంటి సంబంధం లేని వారితో ఆగమేఘాల మీద పనులు పూర్తి చేయాలని చూస్తోంది. దీనివలన ప్రజలు పొందబోయే ప్రాపర్టీ కార్డులు అసలు నిజంగా చెల్లుబాటు అవుతాయా లేదా అనే చర్చ జరుగుతుంది. క్షేత్రస్థాయిలో స్వామిత్వ కోసం జరుగుతున్న పనులను గమనిస్తే భవనాలు మరియు రోడ్ల నిర్మాణాలు అన్నీ నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్నాయని సర్వేయర్ లు కాకుండా వైద్యులు ధ్రువీకరించినట్టు ఉంది.

# వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి వకుళమాత అన్నదాన భవన నిర్మాణానికి ఆదివారం నర్సాపురంకు చెందిన ఉప్పులూరి గోపాలకృష్ణమూర్తి, ఇందిరదేవి దంపతులు కుటుంబ సభ్యులు రూ.లక్ష విరాళాన్ని అందించారు.

వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. దాతలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సూపర్నెంట్ రాంబాబు స్వామివారి చిత్రపటం అందించారు.

# స్మార్ట్ రైస్ కార్డులతో ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతం

- రేషన్ పక్కదారి పట్టకుండా కూటమి ప్రభుత్వం చర్యలు
- స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రేషన్ సరుకులు పంపిణీలో అక్రమాలను అరికట్టేందుకు కూటమి ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకువచ్చిందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. ఆదివారం రామచంద్రపురం మండలం, ద్రాక్షారామ గ్రామపంచాయతీ పరిధిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు బియ్యం, నిత్యవసర సరుకులను సక్రమంగా పంపిణి చేస్తూ కూటమి ప్రభుత్వం వ్యవస్థను మరింత బలోపేతం చేసిందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో పేద ప్రజలకు చెందాల్సిన సరుకులు ప్రక్కదారి పట్టి విదేశాలకు ఎగుమతి అయ్యాయని అన్నారు. గత ప్రభుత్వానికి పూర్తి వ్యతిరేకంగా పేదల బియ్యం వారికే దక్కేలా స్మార్ట్ కార్డు అనే ఆధునిక విధానం క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రభుత్వం రైస్ స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టిందన్నారు. ద్రాక్షారామ గ్రామంలో ఉన్న 2255 రైస్ కార్డులు, 5 రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ జరుగుతుందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డు కలిగి ఉన్న లబ్ధిదారులు రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా ఉచితంగా రేషన్ పొందే అవకాశం ప్రభుత్వ కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం,బిజెపి పార్టీలలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, పెంకె సాంబశివరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకె అన్నపూర్ణ, జనసేన పార్టీ జిల్లా సెక్రెటరీ సంపత్ సత్యనారాయణ, వార్డు మెంబర్ కాళ్ల కురుస ఏడుకొండలు, కర్రా నాగేశ్వరరావు, అల్లం రామకృష్ణ, ఆళ్ళ బుజ్జి, కోళ్ల శ్రీనివాస్, ఆకుల కొండలరావు, జగత రమణ, సెక్రటరీలు పెట్టా సత్యనారాయణ, వెంకట్, వీఆర్వో పరంజ్యోతి, రేషన్ డిపో డీలర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏజెన్సీలో 'గంజాయి' వాహనం బోల్తా!

- రూ.20 లక్షలు సరుకు పోలీసులు స్వాధీనం





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో గంజాయితో వెళుతున్న ఒక వాహనం బోల్తా పడడంతో సుమారు 200 కిలోల గంజాయి పోలీసులకు పట్టుబడింది. రంపచోడవరం మండలం చిన్న బీరంపల్లి గ్రామం వద్ద ప్రధాన రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బోల్తా పడిన వాహనంలో గంజాయి లభ్యమైంది. గంగవరం వైపు నుండి ఐ.పోలవరం వైపు వేగంగా వస్తున్న ఒక కారు బీరంపల్లి సమీపంలో ప్రమాదానికి గురై బోల్తా పడడంతో గంజాయి బస్తాలు బయటపడ్డాయి. వెంటనే స్థానికులు ఈ సమాచారాన్ని రంపచోడవరం పోలీసులకు అందించడంతో పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి విచారణ ప్రారంభించారు. కాగా ఈ ప్రమాదం జరిగిన వెంటనే వాహనం డ్రైవర్ పరారీ కావడంతో పూర్తి వివరాలు అందలేదు. డ్రైవర్ కాకుండా గంజాయి స్మగ్లింగ్ చేసే వ్యక్తులు ఎవరైనా వాహనంలో ఉన్నారా లేరా, గంజాయి ఎక్కడి నుంచి నుండి ఎక్కడికి రవాణా జరుగుతుంది పోలీస్ విచారణలో తేలాల్సి ఉంది. ఇటీవల కాలంలో గంజాయి స్మగ్లర్లు బరితెగించి ఏజెన్సీ ప్రాంతాల మీదుగా తరచు గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతుండడంతో పోలీసులు నిఘా వ్యవస్థను పటిష్టం చేయడంతో గంజాయి అక్రమ రవాణా పాల్పడే వ్యక్తులు అనేక మార్గాల్లో వారి చీకటి వ్యాపారం కొనసాగిస్తున్నారు. అందులో భాగంలో మోటార్ బైక్‌లు, ఇతర వాహనాలు గంజాయి రవాణాకు వినియోగిస్తున్నారు. పోలీసులకు పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ. 20లక్షలు ఉంటుందని అంచనా. రంపచోడవరం పోలీసులు ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు త్వరలో తెలియజేస్తామని పోలీసు అధికారులు పేర్కొన్నారు.

# సమస్యల పరిష్కారానికై ఎమ్మెల్యేకు వినతి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం కాకినాడ జిల్లా యూనియన్‌గా కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావుని '104' ఉద్యోగులు కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. 104 ఉద్యోగులకు గత యాజమాన్యం అయినటువంటి అరబిందో కంపెనీ నుండి రావలసిన బకాయిలను, చట్టపరమైన చెల్లింపులను చెల్లించాలని, ప్రస్తుత యాజమాన్యం అయినటువంటి భవ్య సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం వారు బఫర్ ఉద్యోగులను తీసుకోవాలని, నెలకు క్యాజువల్ లీవ్ ఇచ్చే విధానం కొనసాగించాలని, ప్రస్తుత నిత్యవసర ధరలకు అనుగుణంగా ప్రభుత్వ ఔట్ సోర్సింగ్ జిఓ ప్రకారం డీఈఓ లకి 18,500 జీతం అలాగే డ్రైవర్లకు స్లాబ్ విధానం అమలు చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో సేవలందిస్తున్న 104 వాహనాలలో మందులు కొరతలు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఈఎస్ఐ, పిఎఫ్‌లు సక్రమంగా అమలు చేయాలని మరియు ఈఎస్ఐ అమలు కాని ఉద్యోగులందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి త్రిమూర్తులు, డివిజన్ లీడర్ హరిప్రసాద్ మరియు షేక్ ఖలీషా, శ్రీను, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎర్రకాలువ వరద ఉధృతి.. ట్రాఫిక్ మళ్లింపులు

– ఆయా ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
– జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా తాళ్లపాలెం, కంసాలపాలెం ప్రాంతాల్లో ఎర్రకాలువ ఉధృతి పెరగడంతో రహదారులపై వరదనీటి ప్రవాహం కొనసాగుతోందనీ, ఆమేరకు ట్రాఫిక్ మళ్లింపులు అమల్లో ఉన్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండి, అధికారుల సూచనలను పాటించి సహకరించాలని జిల్లా యంత్రాంగం తరపున జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర పర్యటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, జిల్లా మంత్రి కందుల దుర్గేష్ ప్రతి గంట పరిస్థితిని వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ, క్షేత్ర స్థాయి అధికారులకు పునరావాస కేంద్రాల ఏర్పాటు, ప్రజల రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందన్నారు.స్థానిక పరిస్థితికి అనుగుణంగా పునరవాస కేంద్రాల ఏర్పాటు, క్షేత్ర స్థాయిలో సమన్వయ శాఖల అధికారులుతో సమన్వయం చేసుకోవాలని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం టెలికాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ శాఖల అధికారులు, రెవెన్యూ, పోలీస్, వైద్య, విద్యుత్ మరియు ఇతర విభాగాల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ మరియు కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి, ప్రజల కోసం 24%ఇ%7 హెల్ప్‌లైన్ నంబర్లు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో తెలియ చేశారు.

–ప్రజలకు సూచనలు :

నదులు, వాగులు పొంగిపొర్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి.

నాటు పడవలపై తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు ధరించాలి.

స్థానిక అధికారులు, పోలీసులు ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలు పాటించాలి.

అనవసర ప్రయాణాలు మానుకుని సురక్షిత ప్రదేశాల్లో ఉండాలి.

పిల్లలు, వృద్ధులను నీటి ప్రవాహానికి దూరంగా ఉంచాలి.

అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 112 లేదా కంట్రోల్ రూమ్ నంబర్లకు సమాచారం ఇవ్వాలి.తప్పుడు ప్రచారాలను నమ్మకూడదు, అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలి.

కొవ్వూరు డివిజన్ కంట్రోల్ రూమ్ నంబర్లు (24/7):

కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం – 79953 67797

**మండల కేంద్రంలో..**నిడదవోలు – 96762 53740

గోపాలపురం – 70130 27755,దేవరపల్లి – 97058 18045

నల్లజెర్ల – 94910 41451,ఉండ్రాజవరం – 94910 41474

బొమ్మూరు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ నెంబర్ – 89779 35611

**–ట్రాఫిక్ మళ్లింపు సూచన**

తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు – తాడేపల్లిగూడెం మార్గంలో తాళ్లపాలెం మీదుగా వెళ్ళే రహదారిపై ఎర్రకాలువ ఉధృతి కారణంగా వరదనీటి ప్రవాహం కొనసాగుతోంది.

ఈ కారణంగా ఫోర్ వీలర్లు, టూ వీలర్లు సహా ఎలాంటి వాహనాలు కూడా తాళ్లపాలెం రహదారి మీదుగా రాకపోకలు చేయవద్దని మరీ మరీ విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రజల రక్షణ, స్థానికుల ఇబ్బందులు నివారించడానికి వాహనదారులు తప్పనిసరిగా ఈ మార్గాన్ని ఉపయోగించకుండా, ప్రత్యామ్నాయ రహదారులను వినియోగించాలి.

# 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం కాకినాడ జిల్లా యూనియన్ గా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావుని 104 ఉద్యోగులు కలిసి వినతిపత్రాన్ని అందించారు. 104 ఉద్యోగులకు గత యాజమాన్యం అయినటువంటి అరబిందో కంపెనీ నుండి రావలసిన బకాయిలను, చట్టపరమైన చెల్లింపులను చెల్లించాలని, ప్రస్తుత యాజమాన్యం అయినటువంటి భవ్య సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం వారు బఫర్ ఉద్యోగులను తీసుకోవాలని, నెలకు క్యాజువల్ లీవ్ ఇచ్చే విధానం కొనసాగించాలని, ప్రస్తుత నిత్యవసర ధరలకు అనుగుణంగా జీవో నెంబర్ 7 ప్రకారం డీఈఓ లకి 18,500 జీతం అలాగే డ్రైవర్లకు స్లాబ్ విధానం అమలు చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో సేవలందిస్తున్న 104 వాహనాలలో మందులు కొరతలు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, పిఎఫ్, ఈఎస్ఐలు సక్రమంగా అమలు చేయాలని మరియు ఈఎస్ఐ అమలు కాని ఉద్యోగులందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి త్రిమూర్తులు, డివిజన్ లీడర్ హరిప్రసాద్ మరియు ఎస్కే కలిశా, శ్రీను, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎన్టీ రాజాపురం మత్స్య సహకార సంఘం నెంబర్ -14 ఎన్నికలలో ఇజ్జీన రాములు ప్యానల్ విజయం

– విజయం సాధించిన ఇజ్జీన రాములు ప్యానల్
– ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వ కలయిక



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం ఎన్ టి రాజా పురం మత్స్య సహకార సంఘం నెంబర్ బి.14 నూతన పాలకవర్గఎన్నికలు సెప్టెంబర్ తొమ్మిదో తేదీన ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఇజ్జీన రాములు ప్యానల్ విజయం 9 మంది సభ్యులను కార్యవర్గ సభ్యులుగా విజయం సాధించడం జరిగింది. వీరి పదవి కాలం ఐదు సంవత్సరాలు అనగా 2030 వరకు పనిచేస్తారు. జగ్గంపేట రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో గండేపల్లి సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను కలిశారు. విజయం సాధించిన వారందరినీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో రాబోయే ఐదు సంవత్సరాలు మత్స్య సహకార సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆదరణ పథకం ద్వారా పనిముట్లు అందజేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఎన్నికల్లో మత్స్యకార సహకార సంఘ సభ్యులు కొల్లం సురేష్ సెక్రెటరీ, లంక వెంకన్న, ఇంజరపు వీరాస్వామి,ఇజ్జీన రాంబాబు, ఇంజరపు చిన్నోడు, గాలింకి మోసమ్మ,ఇజ్జీన చిన్నోడు, ఇందిరపు సీతారాముడు విజయం సాధించారు ఈ కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన్ రావు, కంటిపూడి సత్యనారాయణ, కేతిన వెంకన్న చౌదరి, కానుకలను శ్రీను, జాస్తి సత్యనారాయణ, సాని పిని విశ్వేశ్వరరావు, సానిపిని రాజేంద్ర, బొల్లిన వాసు, కాను కొలను వాసు, గుర్రం శ్రీను, వింజరపు పెద్దకాపు, ఆరుగొల్లు లక్ష్మణ్, బత్తిన కనకరాజు పాల్గొన్నారు.

## ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాలలో ఘనంగా హిందీ దివస్ వేడుకలు








**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివారం హిందీ భాషా దినోత్సవం ఘనంగా జరిగిందని కళాశాల ప్రిన్సి పాల్ కె.కరుణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జీ కళాశాలల అకడమిక్ డైరక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ మన రాష్ట్రభాష అయిన హిందీ యొక్క గొప్పతనం, హిందీ భాషను నేర్చుకోవడం వలన కలిగే ప్రయోజనాలను గురించి సమాజంలో సాహిత్యం మంచి పాత్ర పోషిస్తుందని, భాషా గొప్పతనాన్ని, శాస్త్ర పఠనం మరియు భారతీయ సంస్కృతిలో ఇమిడి ఉన్న వైజ్ఞానిక అంశాలను మరియు కృషితో నాస్తి దుర్భిక్షం అని విద్యార్థులకు ఆయన తెలియజేశారు. ముఖ్య అతిథిగా భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి.రవి కిరణ్ మాట్లాడుతూ భారతదేశంలో అత్యధికమంది మాట్లాడే భాష హిందీ, ప్రపంచంలో అత్యధికులు మాట్లాడే 5వ పెద్దభాష హిందీ అనీ, ఆర్టికల్ 343(1) ప్రకారం హిందీ భారతదేశ అధికార భాషగా తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ హిందీ భాష భారతదేశానికి గౌరవ చిహ్నం వంటిదని, భాష ద్వారా జీవన గమ్యాన్ని నేర్చుకోవచ్చని, హిందీ భాష జీవనోపాధిగా కూడా ఉపయోగపడుతుందని తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ హిందీ భాషా దినోత్సవం యొక్క గొప్పతనం మరియు హిందీ భాష పట్ల శ్రద్ధా భక్తులు కలిగి ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన, వక్తృత్వం, హిందీభాష ఆవశ్యకత పాటలు మొ॥న పోటీలు నిర్వహించి వాటిలో విజేతలుగు నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల హిందీ ఉపన్యాసకుడు కె.ఆనందరావు మరియు అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఓజోన్ డే పై పోటీల నిర్వహణ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రపంచ ఓజోన్ డే సందర్భంగా ఎపి కోస్ట్ మరియు గ్రీన్ ఇండియా ఫౌండేషన్ సంయుక్తంగా డ్రాయింగ్, వ్యాసరచన మరియు ముఖాభినయం పోటీలు కాకినాడలో వివేకనందా పార్క్ లైబ్రరీలో నిర్వహించారు. ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ –1 విద్యార్థినులు పోటీలు నిర్వహణలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జీ కళాశాలల అకడమిక్ డైరక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ ఇటువంటి పోటీల నిర్వహణలో పాలుపంచుకోవడం వల్ల విద్యార్థినీలలో నిర్వహణ సామర్థ్యం మెరుగుపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీలను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ మా ఎన్.ఎస్.ఎస్. విద్యార్థినీనులు ఇటువంటి కార్యక్రమంలో పాలుపంచుకోవడం మిగతా విద్యార్థినీలకు స్ఫూర్తిదాయకం అన్నారు. ఇటువంటి మరిన్ని సాంఘిక అవగాహన కార్యక్రమములలో పాలు పంచుకుంటారని అశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. యూనిట్ –1, ప్రోగ్రాం ఆఫీసర్ యమ్.శ్రీనివాస్, ఆస్టిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.నవ్య, మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్‌లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యంపై ప్రైవేటు నీడ! పేదల వైద్యానికి ముప్పు?



- పీపీపీ కాదు, ఇది ప్రైవేటీకరణ!
- చంద్రబాబు తన 14 ఏళ్ళ హయాంలో ఒక్క కాలేజీ అయినా కట్టారా?
- 54 సంస్థల నిర్వీర్యం తర్వాత.. ఇప్పుడు మెడికల్ కాలేజీలా?
- వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను, ఆరోగ్యశ్రీ సేవలను ప్రైవేటుపరం చేయాలన్న కూటమి ప్రభుత్వ ఆలోచనలపై వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి తీవ్రంగా మండిపడ్డారు. ఇది పేద, మధ్య తరగతి ప్రజల వైద్యానికి ముప్పు తెస్తుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేసి, వాటిలో 6 కాలేజీలను పూర్తి చేసిందని, మిగిలిన 11 కాలేజీలను మూడు దశలలో పూర్తి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసిందని ఆమె గుర్తు చేశారు. అయితే, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలని చూస్తోందని, ఇది రాష్ట్ర భవిష్యత్తుకు ప్రమాదకరమని ఆమె హెచ్చరించారు. ఈ ప్రైవేటీకరణ నిర్ణయంతో పేద కుటుంబాల విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి పేదల పట్ల బాధ్యత లేదని, కేవలం తమకు నచ్చిన వారికి ప్రభుత్వ ఆస్తులను కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ప్రైవేటుకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయంపై జమ్మలమడక నాగమణి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ హయాంలో తీసుకువచ్చిన మెడికల్ కాలేజీలను నిర్వీర్యం చేయడం ద్వారా పేదల ఆరోగ్య హక్కును కాలరాస్తున్నారని ఆమె మండిపడ్డారు. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రైవేటు చేతుల్లోకి వెళితే, నాణ్యమైన వైద్యం పేదలకు అందని ద్రాక్షగా మారుతుందని ఆమె అన్నారు. "ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు రూ.5,000 కోట్లు ఖర్చు చేయలేకపోతున్న ప్రభుత్వం, నచ్చిన పనుల కోసం మాత్రం లక్షల కోట్లు అప్పులు చేస్తుంది" అని ఆమె విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కాలేజీలు మంజూరు చేసినప్పటికీ, వాటిపై హోం మంత్రి అనిత తప్పుడు ప్రెజెంటేషన్ ఇచ్చారని నాగమణి ఆరోపించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా 1995-2004, 2014-2019 వరకు మొత్తం 14 సంవత్సరాలు ఉన్నప్పుడు ఒక్కటైనా మెడికల్ కాలేజీ నిర్మించారా అని ఆమె ప్రశ్నించారు. పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్) అంటే ప్రైవేటీకరణ కాదని మంత్రులు చెబుతున్నప్పటికీ, ఇది పూర్తిగా ప్రైవేటీకరణేనని నాగమణి అన్నారు. "పీపీపీ మంచిదని మంత్రులు మాట్లాడుతున్నారు. "పీపీపీ బాగుంటే, బ్రహ్మాండంగా ఉంటే ఎయిమ్స్‌ని కేంద్ర ప్రభుత్వం ఎందుకు ప్రైవేటుకు ఇవ్వలేదు?" అని ఆమె నిలదీశారు. ప్రైవేటుకి మెడికల్ కాలేజీలు ఇవ్వడం ట్రయల్ రన్‌గా మొదలు పెట్టారా? అని ఆమె ప్రశ్నించారు.

ప్రభుత్వ నిర్ణయంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఈ విధానం వల్ల పేద ప్రజలు వైద్య విద్యకు, నాణ్యమైన వైద్యానికి దూరం అవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. సహకార సంస్థలు, డైరీ సంస్థలు, గోదావరి ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ వంటి 54 సంస్థలను నిర్వీర్యం చేశారని, ఇప్పుడు మెడికల్ కాలేజీల వంతు వచ్చిందని ఆమె ఎద్దేవా చేశారు. ఈ నిర్ణయం వెనుక ప్రభుత్వానికి పేద ప్రజల పట్ల ఉన్న నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తోం దని ఆమె అన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో కొత్త మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయగా, ప్రస్తుత ప్రభుత్వం వాటిని నాశనం చేయాలని చూస్తోందని ఆమె ఆరోపించారు. ఈ నిర్ణయం పేదల వైద్యానికి తీవ్ర ముప్పు అని, దానిని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజాందోళన తప్పదని ఆమె హెచ్చరించారు.

## 15వ తేదీన కాకినాడలో యధావిధిగా పీజీఆర్ఎస్ కార్యక్రమం - జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో సెప్టెంబర్ 15 వ తేదీన సోమవారం కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి రాలేని అర్జిదారులు, వారి యొక్క అర్జీలను మీకోసం.ఎపి.జివోవి.ఇన్. వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు వారి యొక్క అర్జీల యొక్క స్థితి తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు.

# శ్రీదేవి అమ్మవారి దసరా ఉత్సవాలు సందర్భంగా పందిరి రాట మహోత్సవం









**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక శ్రీదేవి యువజన సంఘం కాకినాడ వారి ఆధ్వర్యంలో శ్రీదేవి అమ్మవారి దసరా ఉత్సవాలు సందర్భంగా పందిరి రాట మహోత్సవం ఘనంగా జరిగింది. పందిరి రాటా కు పీటల మీద కూర్చుని పూజ చేసిన భక్తులు పునా రాజేష్, జ్యోతి దంపతులిచే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తనయుడు మోహన్ వర్మ చేతుల మీదగా ఘనంగా పందిరి రాట మహోత్సవం ప్రారంభించారు. రాజాజి వీధి గోల్డ్ మార్కెట్ సెంటర్ నందు బాదం వారి సంధి వ్యాపారస్తులు మరియు మహిళలు అందరూ కలిసి ఈ కార్యక్రమమును విజయవంతం చేసినారు.

గోల్డ్ మార్కెట్ సెంటర్ రాజాజీ వీధి బాదం వారు సందు శ్రీదేవి నవరాత్రి మహోత్సవ సందర్భంగా పందిర్రాటకు కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు శ్రీదేవి యువజన సంఘం కాకినాడ వారిచ్చే ఘనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో గ్రంధి బాబ్జి బచ్చు శేఖర్ తదితరులు హాజరైనారు. శ్రీదేవి యువజన సంఘం కాకినాడ ఆధ్వర్యంలో శ్రీదేవి అమ్మవారి దసరా ఉత్సవాలు సందర్భంగా పందిరిరాట మహోత్సవంలో భాగంగా పాల్గొన్న కె.ఎస్.వి.జె. సుబ్రహ్మణ్యం,ఆనంద్, తైనాల నారాయణరావు, కే.రాంబాబు, అక్కునాయుడు, మణికంత మరియు శ్రీదేవి యువజన సంఘం సభ్యులు, ప్రెసిడెంట్ ఎల్.సత్యవతి, సెక్రెటరీ కే.లలితా దమయంతి, కె.ఉమా, వైస్ ప్రెసిడెంట్,టి.అచ్యుతామణీ, పి.సరస్వతి బి.రామావతి, బి.రమణమ్మ, కె.కాంతం, వి.లక్ష్మి, కె.రమణమ్మ, యార్రైయమ్మ, జి. యాఱ్రేయమ్మ, బి.వెంకట సత్యవతి కుమారి, మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రులు ఘనంగా జరిపిద్దాం

- రాట ముహూర్తం కార్యక్రమంలో పాల్గొన్న వాసంశెట్టి సత్యం, ఆలయ అధికారులు





**రామచంద్రపురం/ ద్రాక్షారామం, మేజర్ న్యూస్ :** ద్రాక్షారామం శ్రీ మాణిక్యాంబా సమేత భీమేశ్వర స్వామివారి దేవస్థానంలో ఈ నెల 22-09-2025 నుండి 04-10-2025 వరకు జరుగు దేవి శరన్నవరాత్రి ఉత్సవములులో భాగంగా ఈరోజు ఆదివారం ఉదయం 10:58 ని. పందిరి రాట ముహూర్తం జరిగినది. ఆలయ సహాయ కమిషనర్, కార్య నిర్వహణ అధికారిణి అల్లు వెంకట దుర్గ భవాని, ఆలయ అర్చకులు, వేద పండితులు, వైదిక సిబ్బందితో దసరా మహోత్సవాల్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్ తండ్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవి శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. భక్తుల రద్దీ నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేస్తున్నట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ, పెంకే సాంబశివరావు, కూటమి పార్టీ నాయకులు సంపత్, ఏడుకొండలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ శాఖ గ్రంథాలయంలో 'చదవటం మాకిష్టం'




**కాకినాడ, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని కాకినాడ వివేకానంద పార్కులో గల గాంధీనగర్ శాఖ గ్రంథాలయంలో ఆదివారం నాడు లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాస రావు ఆధ్వర్యంలో చదవటం మాకిష్టం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల్లో పుస్తక పఠనం పట్ల ఆసక్తిని పెంపొందించుటకు గత 135 వారాలుగా ప్రతి ఆదివారం గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో చదవటం మాకిష్టం కార్యక్రమం నిర్వహించడం జరుగుచున్నది.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులతో అరేబియన్ నైట్స్, తెనాలి రామకృష్ణ, చందమామ కథలు తదితర పుస్తకములను చదివించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## దాత మంత్రిప్రగడ జయంతి సందర్భంగా వస్త్రదానం, అన్న వితరణ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** మంత్రిప్రగడ వారి సత్రం వ్యవస్థాపకుడు దాత మంత్రిప్రగడ నరసింహారావు పంతులు 208 జయంతి సందర్భంగా కాకినాడ సినిమా రోడ్లో ఉన్న మంత్రిప్రగడ సత్రంలో పేదలకు వస్త్రదానం, అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం దాత మంత్రిప్రగడ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమానికి పలువురు హాజరై వారి చేతుల మీదగా వస్త్ర దాన,అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కనపర్తి నాగేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బచ్చు శేఖర్, కార్యనిర్వహణాధికారి సిహెచ్ఎస్ఎన్ఎస్ శ్రీనివాస్, సత్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పురాతన ఆరోగ్య శాస్త్రం 'యోగా'




## – ఆరోగ్య ప్రదాతతో ఆత్మీయ సమ్మేళనంలో 'యోగ రత్న' అవార్డు గ్రహీత జ్యోతుల

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** శారీరక,మానసిక పురోభివృద్ధికి యోగా సాధన తోడ్పడుతుందని యోగభారత్ ఫౌండేషన్ చైర్మన్, 'యోగరత్న'అవార్డు గ్రహీత,యోగా గురువు డాక్టర్ జ్యోతుల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఆదివారం కాకినాడ సత్కళావాహినిలో 'ఆరోగ్యప్రదాతతో ఆత్మీయ సమ్మేళనం' కార్యక్రమం నేత్రపర్వంగా సాగింది. ఈ సందర్భంగా జ్యోతుల నాగేశ్వరరావు మాట్లాడుతూ పురాతన ఆరోగ్య శాస్త్రంగా యోగాను అభివర్ణించారు.రోగ నిరోధక శక్తి పెరగడానికియోగా దోహదపడుతుందనీ.. తద్వారా జనం రోగాల బారిన పడకుండా ఉంటారని ఆయన పునరుద్ఘాటించారు.

ఒత్తిడిని అదిమించే శక్తి అల్లోపతి సహా ఏ ఇతర వైద్య విధానాల్లోనూ ఇంతవరకు రాలేదని ఆయన పేర్కొన్నారు. కేవలం యోగా సాధనతో మాత్రమే ఒత్తిడిని అదిగమించగలమని వివరించారు. ఉరుకులు.. పరుగుల జీవితంలో సగటు మనిషి అనేక రోగాల బారిన పడుతున్నారని.. వీటిలో బీపీ, మధుమేహం, అధిక బరువు, గ్యాస్ట్రైటిస్, స్పాండిలైటిస్, పిసిఓడి ప్రధానమైనవని అన్నారు. వీటిని అధిగమించడానికి యోగ సాధన మార్గం అని చెప్పారు. రోగనిరోధక శక్తి వేరు రోగ నివారణ శక్తి వేరనీ.. వీటిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే యోగ భారత్ ఫౌండేషన్ ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టీకరించారు. వైద్య విధానంలో మూలాల్ని పట్టుకోకపోవడం వల్లే రోగాలు నయం కావడం లేదని యోగా గురువు నాగేశ్వరరావు పేర్కొన్నారు. నాడీ శుద్ధి ప్రాణాయామంతో గుండె వ్యాధులకు చెక్ పెట్టవచ్చని ఆయన స్పష్టం చేశారు.. అలాగే ధ్యానం చేయడం ద్వారా మనిషిలో ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. రోగరహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా యోగ భారత్ ఫౌండేషన్ పని చేస్తుందని ఆయన వివరించారు. ఆ తీ ్మ య ం సమ్మేళనంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ ఆధునిక యుగంలో రోగాలు బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోందని... వీటినుంచి దూరం కావాలంటే అమృతతుల్యమైన ప్లాట్ ఫారం కేవలం యోగ మాత్రమేనని వివరించారు. కేవలం అవగాహన లేమి కారణంగానే యోగాకు ప్రజలు దగ్గర కాలేకపోతున్నారని పేర్కొన్నారు.. బద్ధకాన్ని వీడి యోగ సాధన చేపడితే నయం కాని రోగమంటూ ఉండదని వివరించారు.. యోగ సాధన తో దీర్ఘకాలిక రోగాలను సైతం నయం చేసుకుంటున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోందని చెప్పారు.. యోగం ఉంటేనే యోగ సాధనకు దగ్గరవుతారని పలువురు పేర్కొన్నారు. వర్టిగో (తల తిరుగుడు) వంటి దీర్ఘకాలిక రోగాలు కూడా నయమవుతున్నాయన్నారు. మానసిక ప్రశాంతతతో పాటు పాజిటివ్ థింకింగ్ కూడా యోగతో అలవడుతాయని చెప్పారు.

**లక్ష్యం..ప్రకృతి ఆశ్రమం..**

ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కాకినాడకు సమీపంలో ప్రకృతి ఆశ్రమాన్ని అందుబాటులోకి తేవాలన్నది యోగ భారత్ ఫౌండేషన్ లక్ష్యమని ఇందుకు ఆరోగ్యాభిలాషులందరూ సహకరించాలని..ఆదిశగా సమాలోచనలు చేయాలని ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీహరి పేర్కొన్నారు..వందలాదిమంది యోగసాధకులు, ఆరోగ్యాభిలాషులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పిచ్చికుక్కల స్వయం విహారం నుంచి కాపాడండి మహాప్రభో..!



**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** పిచ్చికుక్కల స్వయం విహారం నుండి తప్పించండి మహా ప్రభువు మల్లేపల్లి వాసులు ఆందోళన చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామం లో శనివారం రాత్రి పిచ్చికుక్క స్వైర విహారం చేసి 8 మందిపై దాడి చేసింది. దాడిలో చేతులపై, కాళ్లపై, తొడలపై కరిచి కరవడంతో దొమ్మా పవన్, నరవ చంద్రం, చింతపల్లి శ్రీను, రావిపాటి నాగేశ్వరరావు,రావుల నారాయణరావు, అంకం శ్రీను, బోను శ్రీను, బళ్ళ వినోద్‌లపై దాడి చేసింది. వైద్యం నిమిత్తం వీరిని వెంటనే జడ్ రాగంపేట సిహెచ్‌సికి తరలించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ కుక్కల బెడద అధికమవుతుందని, పలు చోట్ల పగలు రాత్రి తేడా లేకుండా కుక్కలు గుంపులు గుంపులుగా ఏర్పడి ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నాయన్నారు.చిన్నపిల్లలని వీధులలోకి పంపించ లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో గ్రామంలోని ప్రజలు బయటకు రావాలంటేనే భయాందోళన చెందుతుందన్నారు. సంబంధిత అధికారులు తగుచర్యలు తీసుకునికుక్కల బారినుంచికాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆదిత్య వేద - 2కె.25కు ఏర్పాట్లు పూర్తి

## – ప్రో ఛాన్సలర్ సతీష్ రెడ్డి



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ ఆదిత్య వేద-2కె25 కు సంబందించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రో.ఛాన్సలర్ డా.నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలియజేసారు. ఆదిత్య ప్రాంగణం లో జరిగిన స్థానికి పత్రికా విలేకరుల సమావేశంలో ఎన్.సతీష్ రెడ్డి మాట్లాడుతూ "వేద" పేరిట జాతీయ స్థాయిలో టెక్ ఫెస్ట్ సెప్టెంబర్15,16 సోమ, మంగళ వారాలలో నిర్వహిస్తున్నామని, ఈకార్యక్రమంలో దేశం నలుమూలలనుండి పాల్గొనే ఇంజనీరింగ్ విద్యార్థులు తమ కళాశాలనుండి నేరుగా రిజిస్టర్ చేసుకోవచ్చు అని తెలిపారు. ఇంజనీరింగ్ విద్యార్థులలో నిబిడీకృతమై నైపుణ్యాన్ని వెలుగుచూపేందుకు,మరింతగా ద్విగుణీకృతం చేసుకొనేందుకు ఆదిత్య వేద ద్వారా వివిధ రకాల అంశాలలో పోటీలు నిర్వహించి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు, నగదు బహుమతులతో వారిని ప్రోత్సహించడం జరుగుతుందని ఇందు ప్రాజెక్టు,పోస్టర్,పేపర్ ప్రజంటేషన్స్ తదితర విభాగాలలో పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు. ఎంతో ప్రతిష్ఠాకరంగా నిర్వహించే ఈ జాతీయ స్థాయి ఈవెంట్ కు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని ఇతర ప్రాంతాలనుండి వచ్చే విద్యార్థులకు వసతి సౌకర్యం కలగచేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థిలోని సృజనాత్మక భావాలను పరస్పరం పంచుకొని మరింత జ్ఞానం పెంపొందించుకోవడానికి ఆదిత్య వేద-2కె25 చక్కటి వేదికగా నిలుస్తుందని అన్నారు.ఈ సందర్బంగా విద్యార్థుల నూతన ఆలోచననలను ప్రపంచానికి తెలిపేలా వార్తాపత్రికల ద్వారా విశేష ప్రచారం కల్పించి చిన్నారులను ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా. ఎం.శ్రీనివాసరెడ్డి, వైస్ చాన్సలర్ ప్రో ఎంబి శ్రీనివాస్, ప్రో వైస్ చాన్సలర్‌లు డా.ఎస్ రమాశ్రీ,డా.ఏ.రమేష్,డా.రవి తంగజన్, డీన్ లు ప్రోగ్రాం కో.ఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

# లోడొడ్డిలో చట్ట విరుద్ధ చర్యలపై ప్రజలకు పోలీసులు అవగాహన

## – యువతకు వాలీబాల్ కిట్లు అందజేత




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని జడ్డంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని లోడొడ్డి గ్రామంలో చట్ట విరుద్ధ కార్యకలాపాలు, సామాజిక సమస్యలపై ప్రజలకు పోలీసులు ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై చిన్నబాబు గ్రామస్థులకు గంజాయి సాగు, రవాణా, వినియోగం వలన కలిగే తీవ్ర పరిణామాలను వివరించారు. అలాగే బాల్యవివాహాలను నివారించడంలో గ్రామస్థులు చురుకుగా ముందుకు రావాలని, చిన్నపిల్లల భవిష్యత్తును రక్షించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలకు రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు రవాణా నియమాలను పాటించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. అదేవిధంగా, ఇటీవల పెరుగుతున్న ఉద్యోగ మోసాలపై జాగ్రత్తలు తీసుకోవాలని, ఆకర్షణీయమైన ఉద్యోగ వాగ్దానాలకు లోబడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులుపొలాలలో అక్రమంగా విద్యుత్ వైర్లు వేయడం వలన జంతువులు, మనుషులు ప్రాణాలు కోల్పోతున్న సందర్భాలు జరుగుతున్నందున, అటువంటి ప్రాణాంతక చర్యలను తక్షణం మానుకోవాలని గ్రామస్థులకు తెలియజేశారు. యువతను ఉద్దేశించి, గంజాయి సంబంధిత కేసుల్లో పాలుపంచుకుంటే వారి భవిష్యత్తు ఎలా దెబ్బతింటుందో ఎస్ఐ చిన్న బాబు తెలిపారు. చదువు, ఉద్యోగం, క్రీడలు, సమాజ సేవ ద్వారా భవిష్యత్తు నిర్మించుకోవాలని వారికి సూచించారు. అనంతరం యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు స్థానిక యువతకుపోలీసులు వాలీబాల్ కిట్‌ను అందజేశారు.

# నేడు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహణ

## – ఆర్డీఓ శ్రీరమణి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ జరుగుతుందని, ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. కావున డివిజన్‌లోని 11 మండలాల పరిధిలో గల ప్రజలు ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆమె తెలిపారు.

# శ్రీ సత్యదేవుని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు పాకా వెంకటసత్యనారాయణ



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దర్శనార్థం భీమవరం ఎంపి (రాజ్యసభ సభ్యులు) పాకా వెంకట్ సత్యనారాయణ స్వామివారి సన్నిధికి విచ్చేశారు. ముందుగా ఆలయ అధికారులు దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితుల వేద ఆశీర్వచనం అందించుగా దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావు స్వామివారి చిత్ర పటము, ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో పిఆర్ఓ విభాగం గణపతి పాల్గొన్నారు.